www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




ప్రజాభవన్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వార్ రూంను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. సమ్మిట్ ఏర్పాట్ల పైన సమీక్ష


యాదాద్రి భువనగిరి | శనివారం 06, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 195 | పేజీలు: 08 | వెల: 5/


## భారత్‌తో బంధం బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్



**న్యూఢిల్లీ, డిసెంబర్5(వార్త వేదిక సూర్య):** టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై

మిగతా 2లో..





## మీరు అండగా ఉంటే..
# ఢిల్లీనైనా ఢీకొడతాం

- 40 వేల ఉద్యోగాల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు విడుదల
- హైదరాబాద్ నగరంలా వరంగల్ ను తీర్చి దిద్దుతాం
- ఔటర్ రింగ్‌రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎయిర్‌పోర్టు నిర్మిస్తాం.
- నర్సంపేటకు మరో 3500 ఇండ్లు మంజూరు
- వరంగల్ జిల్లా నర్సంపేట ప్రజా పాలన- ప్రజా విజయోత్సవ సభ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**నర్సంపేట,డిసెంబర్5(వార్త వేదిక సూర్య):** ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎప్పుడు వచ్చినా.. కాకతీయులు, సమ్మక్క- సారక్క, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తి కనిపిస్తుంది. గత పదేళ్లలో బీఆరెస్ నాయకులు తమ ఆస్తులు పెంచుకున్నారు తప్ప, నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదు. వరి వేసుకుంటే ఉరి అని ఆనాటి ముఖ్యమంత్రి హెచ్చరించిన పరిస్థితి. కానీ ఈనాడు సన్న వడ్లు పండిస్తే గిట్టుబాటు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్నాం. రైతులకు 24 గంటల

మిగతా 2లో..



## మల్లా మన ప్రభుత్వమే వస్తది!

- మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండయి
- కొన్ని కొన్ని సమయాలు కష్టాలు వస్తయి
- వాటికి వెరవకూడదు
- గజ్వేల్ నియోజక వర్గ పరిధిలోని, ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్ల తో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్

**ఎర్రవెల్లి,డిసెంబర్5(వార్త వేదిక సూర్య):** మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండయి. కొన్ని కొన్ని సమయాలు కష్టాలు వస్తయి. వాటికి వెరవకూడదు. మల్లా మన ప్రభుత్వమే వస్తది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తయి. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో, నూతన తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ స్వయం సమృద్ధి చెంది స్వయం పాలిత కేంద్రాలుగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయని తెలంగాణ తొలి ముఖ్య మంత్రి బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు.

దళిత గిరిజన బహుజన మహిళా వర్గాలకు కుల వృత్తులకు, నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధికి నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలు, పల్లె ప్రగతికి అందించిన ఆర్థిక సహకారం., తెలంగాణ పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతానికి తోడ్పాటును అందించాయని , తాను దార్శనికత తో తాను సీఎం గా చేపట్టిన పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి బి ఆర్ఎస్

మిగతా 2లో..



## ఏమి ఒరగబెట్టారని..
## ఏం పొడిచారని విజయోత్సవాలు?

- ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. హామీలను ఎగ్గొట్టినందుకు ఆయన పేరు ఎగవేతల రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డిని ఇక నుంచి రాబందు రెడ్డి అని పిలవాలి.
- ప్రజా పాలనా విజయోత్సవాలు కాదు.. ప్రజా వంచనోత్సవాలు
- రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలి
- రైతుల దగ్గరకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా?
- రేవంత్ రెడ్డి ముందు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలి
- కాంగ్రెసును జనం ఓడించి బొందపెట్టడం ఖాయం
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**హైదరాబాద్,డిసెంబర్5(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ఇచ్చిన హామీలెప్పుడు అమలవుతాయా అని రైతులు, రైతు కూలీలు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, పెన్షను దారుల వంటి వర్గాలన్నీ రెండేళ్లుగా ఆశగా చూస్తుంటే, హామీలను అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవా లంటూ రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలి. ఏ మొహం పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేస్తూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుకూలురను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏం సాధించిందని ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టినందుకు విజయోత్సవాలా? ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను

మిగతా 2లో..

### కేటీఆర్‌ది విషపూరితమైన
## ఆలోచన

- ఎల్‌బి నగర్‌లో సిరీస్ ఫ్యాక్టరీ భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది కేటీఆర్ కాదాలి?
- అయ్య ముఖ్యమంత్రిగా, కొడుకు మంత్రిగా వేల ఎకరాలు ధారాదత్తం చేశారు
- హిల్ట్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి కౌంటర్

**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** హిల్ట్ పాలసీపై బి.ఆర్.ఎస్ విమర్శలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిప్పికొట్టారు. శుక్రవారం



సచివాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ ఆరోపణలపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. హిల్ట్ పాలసీలో రెండు అంశాలు బిఆర్ఎస్ పాలనలో వచ్చినవే, ఆ ఫైల్‌పై మంత్రిగా కేటీఆర్ సంతకం చేసిన సంగతి మరిచారా? గత ప్రభుత్వంలో కోకాపేట, నియోపోలిస్ ప్లాట్లు వేలం వేశారు, హిల్ట్‌ను దోపిడీ పాలసీ అంటున్న కేటీఆర్‌కు ఇవి గుర్తులేవా?

ఓఆర్ఆర్ నిర్వహణను కూడా వేలం వేశారు. అయ్య ముఖ్యమంత్రిగా

మిగతా 2లో..



## తెలంగాణ రైజింగ్-2047
## గ్లోబల్ సమ్మిట్‌కు రండి

- జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను ఆహ్వానించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**న్యూఢిల్లీ:** హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న.. తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్కు హాజరవ్వాలని.. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. న్యూఢిల్లీలోని జమ్మూకశ్మీర్ హౌస్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాను మంత్రి కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం.. ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ

మిగతా 2లో..

### పోలీసులంటే మీకెందుకంత కక్ష
## రేవంత్ రెడ్డి గారు?

- నిత్యం పోలీసుల పహారా నడుమ పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి
- ఇప్పుడు ఆ పోలీసుల జీవితాలతో చెలగాటం మాడటం దుర్మార్గం
- ఎన్నికలకు ముందు ఏక్ పోలీస్ వ్యవస్థ తెస్తామని ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి
- అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కారు
- ప్రైవేటు ఆసుపత్రులకు పెండింగ్ బకాయిలు విడుదల చేయకుండా ఆరోగ్య భద్రత ద్వారా పోలీసులకు అందించే వైద్య చికిత్సలను నిమ్స్ ఆసుపత్రికే పరిమితం చేయడం అత్యంత దుర్మార్గం : మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,డిసెంబర్5(వార్త వేదిక సూర్య):** పోలీసుల జీతాల నుండి ప్రతినెలా ఆరోగ్య భద్రత కోసం డబ్బులు కట్ చేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం.. వారికి సేవలు అందించడంలో మాత్రం తీవ్ర వివక్ష చూపిస్తోంది. నిత్యం ప్రజల భద్రత కోసం కృషి చేసే పోలీసులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యాన్ని దూరం చేసి, నిమ్స్ ఆసుపత్రికే పరిమితం చేయడం శోచనీయం. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల, సకాలంలో వైద్యం అందక పోలీసు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గతేడాది అక్టోబర్‌లో గుండెపోటుకు గురైన ఏఆర్ ఎస్సై జనార్దన్‌రావును 'గోల్డెన్ అవర్'లో ఓ ప్రముఖ ప్రైవేటు దవాఖానకు తరలించినప్పటికీ.. పోలీసు ఆరోగ్య భద్రత కార్డు ద్వారా చికిత్సకు నిరాకరించడంతో సకాలంలో చికిత్స అందక ప్రాణాలు కోల్పోయాడు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నా, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అనేక ఇబ్బందులు

మిగతా 2లో..

## చంద్రబాబును కలిసిన
## తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరు కావాలని ఆహ్వానం



**అమరావతి,(వార్తవేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరప తలపెట్టిన ఈ కార్యక్రమానికి రావా ల్సిందిగా ముఖ్యమంత్రిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రిని కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను దావోస్ సమ్మిట్ తరహాలో నిర్వహిస్తున్నామని తెలి పారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు.

## ఉస్మానియా యూనివర్సిటీ పనుల్లో
## విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యం

- చారిత్రక భవనాలను సంరక్షిస్తూనే నూతన భవనాల నిర్మాణం
- ఈ నెలాఖరు నాటికి అభివృద్ధి పనులపై తుది నిర్ణయం
- ఓయూ అభివృద్ధి పనులపై సమీక్షలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి
- 10న యూనివర్సిటీని సందర్శించనున్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్,డిసెంబర్5(వార్త వేదిక సూర్య):** ఉస్మానియా యూనివర్సిటీలో (ఓయూ) చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, బోధన సిబ్బంది అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు.

మిగతా 2లో..



SCAN ME

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఏమి ఒరగబెట్టారని.. ఏం పొడిచారని విజయోత్సవాలు?

మొదటి పేజీ తరువాయి..

నిలువెల్లా దగా చేసిన కాంగ్రెస్ సర్కారుకు విజయోత్సవాలు చేసుకునే అర్హత లేదు. ప్రజలను వంచించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుగా క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలి.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు అలవికాని హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి మోసం చేసినందుకు విజయోత్సవాలా ... ఎందుకు విజయోత్సవాలు ... ఏమి ఒరగబెట్టారని, ఏం పొడిచారని విజయోత్సవాలు ... సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎంపీటీసీ, జడ్ పిటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలి. అపుడు నమ్మించి మోసం చేసిన కాంగ్రెసును జనం ఓడించి బొందపెట్టడం ఖాయం

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తంలో ఇచ్చిన 420 హామీల్లో ఎన్ని వాగ్దానాలు అమలు చేసారో ప్రజలకు వివరించే దమ్ముందా ముఖ్యమంత్రికి ... రెండేళ్ల పాలనపై ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ సర్కారుకు దమ్ముంటే హామీల అమలుపై శాఖల వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలి. మంత్రులంతా తమ శాఖల్లో ఇచ్చిన హామీల్లో అమలు చేసినవెన్ని అనే అంశాలపై ప్రజలకు శ్వేతప్రతాల రూపంలో వివరణ ఇవ్వాలి.

ఎందుకు ప్రజా విజయోత్సవాలు? కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అభయ హస్తము పేరుతో ఆరు గ్యారంటీల కార్డును ప్రధాన హామీగా ఇవ్వడమే కాకుండా, కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఈ ఆరు గ్యారంటీలను బాండ్ పేపర్ల రూపంలో ప్రజలకు మాటిచ్చి ఎన్నికల్లో గెలిచి, పదవులు పొందాకా ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేసినందుకా?

ఎందుకు ప్రజా విజయోత్సవాలు ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక తొలి సంతకం అభయ హస్తం ఫైలు పైనే చేశారు. క్యాబినెట్ తొలి భేటీలో కూడా అభయహస్తం ఆరు గ్యారంటీల కార్డుకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించి, దానికి చట్టబద్ధత కల్పించకుండా అటకెక్కించి తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకా?

ఎందుకు ప్రజా విజయోత్సవాలు ... తెలంగాణలో మార్పు తమతోనే సాధ్యమన్న కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ రంగంలోనూ మార్పు సాధించకుండా మరింత దిగజార్చుతూ ... రాష్ట్రం పరిస్థితిని పేనం నుంచి పొయ్యిలో పడిన విధంగా మార్చినందుకా?

ఎందుకు ప్రజా విజయోత్సవాలు ... బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పథకాల్లో జరిగిన అవినీతిని వెలికితీసి కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావులను దోషులుగా నిలబెడుతామని, వారు దోచుకున్న అవినీతిని కక్కిస్తామని చెప్పి ... అవేమి చేయకుండా వారితో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని సగం సొమ్మును కొట్టేసినందుకా?

ఎందుకు ప్రజా విజయోత్సవాలు ... కాళేశ్వరం, మిషన్ భగీరథ స్కాములే కాకుండా, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్, ధరణి అక్రమాలపై ఇప్పటి వరకు గత ప్రభుత్వ పెద్దలపై ఒక్క కేసు కూడా నమోదు చేయకుండా బీఆర్ఎస్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నందుకా?

ఎందుకు ప్రజా విజయోత్సవాలు ... కాంగ్రెసు రెండేళ్ల పాలనలో సిఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన కోటరి, మంత్రులు కొందరు కాంగ్రెస్ నేతలు అవినీతికి పాల్పడుతూ వేల కోట్లు వెనకేసుకుంటున్నందుకా?

ఎందుకు ప్రజా విజయోత్సవాలు ...హిల్ట్ పాలసీ తెచ్చి పారిశ్రామిక వాడల్లో ఉన్న 9292 ఎకరాల భూములను కొల్లగొట్టె లంకెబిందెలు దొరికినందుకా ... హిల్ట్ పాలసీ జీవో-27 బయటకు ఎలా వచ్చిందని ఎంక్వయిరీ నిర్వహించడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి.

తమది ప్రజా ప్రభుత్వం - పారదర్శక పాలన అంటున్నసీఎం రేవంత్ రెడ్డి పబ్లిక్ డొమూనులో పెట్టాల్సిన జీవో-27 బయటకు ఎలా వెళ్లిందని విచారణ జరిపించడం దారుణం. ఆ జీవో బయటకు రాకుండా ఉంటే గుట్టుచప్పుడు కాకుండా రూ.ఆరు లక్షల 29 వేల కోట్ల స్కామ్ కు పాల్పడుదామనుకున్నారు.

హిల్ట్ పాలసీ మాదిరిగా ఇంకా భూములను కొల్లగొట్టేలా ఉన్న జీవోలన్నింటినీ పబ్లిక్ డొమెనులో పెట్టాలి. ఇప్పటి వరకు ప్రభుత్వం శాఖల వారీగా జారీ చేసిన జీవోలన్నింటినీ పబ్లిక్ డొమైనులో పెట్టాలి. సిఎం రేవంత్ రెడ్డి నీకు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు బోనస్ వంటి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై రైతుల దగ్గరకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా?

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అన్నావు, నెలకు నాలుగు వేల నిరుద్యోగ భృతి అని ఇచ్చిన హామీలపై నిరుద్యోగుల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా?

- వృద్ధులకు నెలకు ఇచ్చే పెన్షను మొత్తాన్ని రెండు వేల నుంచి నాలుగు వేలకు పెంచుతామన్నారు. దివ్యాంగులకు ఇచ్చే నాలుగు వేలపెన్షను మొత్తాన్ని ఆరు వేలకు పెంచాతమన్నారు. ఈ హామీలపై వృద్ధులు, దివ్యాంగుల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా ?

మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం ... అలాగే కాలేజీలకు వెళ్లే యువతలకు ఇస్తామన్న స్కూటీలపై, వివాహం చేసుకునే ఆడపడుచులకు కళ్యాణమస్తు పథకం కింద లక్షరూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీలపై అక్కచెల్లల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా ? వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామన్న హామీపై కూలీల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా?

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి అసెంబ్లీ సెగ్మెంటుకు 3,500 ఇండ్ల చొప్పున ఈ ఏడాది నాలుగున్నర లక్షల గృహాలను నిర్మిస్తామని ఇచ్చిన హామీపై ఇండ్లు లేని పేదల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా? అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన రైతు డిక్లరేషనుపై రైతుల వద్దకు, యూత్ డిక్లరేషన్ పై యువకుల వద్దకు, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషనుపై దళితులు, గిరిజనుల వద్దకు, బీసీ డిక్లరేషన్ పై బీసీ సోదరుల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా?

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు అలవికానీ హామీలు. ఆచరణ సాధ్యం కాని హామీలు, బూటకపు హామీలు 420 ఇచ్చారే ... వాటిపై ప్రజల్లోకి వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా?సిఎం రేవంత్ రెడ్డి నీ రెండేళ్ల పాలనకు నిర్వహించాల్సింది ప్రజా విజయోత్సవాలు కాదు ... ప్రజా వంచనోత్సవాలు ... ప్రజా దగా ఉత్సవాలు.

ముఖ్యమంత్రి పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు హామీలను ఎగ్గొట్టినందుకు ఆయన పేరు ఎగవేతల రేవంత్ రెడ్డి. రెండేళ్ల పాలనలోనే వేల కోట్ల అవినీతికి పాల్పడినందుకు గాను %% పేద రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నందుకు గాను రేవంత్ రెడ్డిని ఇక నుంచి రాబందు రెడ్డి అని పిలవాలి.

తక్షణమే ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలను రద్దు చేయాలి. ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి.

# మీరు అండగా ఉంటే.. ఢిల్లీనైనా ఢీకొడతాం

మొదటి పేజీ తరువాయి..

ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు రైతు భరోసా అందించాం. 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ. 20 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిది. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ.

గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇవ్వాలంటే వాళ్ల ఆస్తులు రాసిచ్చినట్లు మాట్లాడారు. కానీ ప్రజా ప్రభుత్వంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నాం. రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మంది



బిడ్డలకు సన్నబియ్యం అందిస్తున్నాం. ఏడాదికి రూ. 13 వేల కోట్లు భారమైనా.. పేదవాడి ఆకలి తీర్చాలని సన్నబియ్యం అందిస్తున్నాం. సంక్షేమ పథకాలు పేదలకు అందాలన్నదే మా ప్రయత్నం.

2004 నుంచి 2014 వరకు వైఎస్ హయాంలో పదేళ్లలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రూ. 22,500 కోట్లతో ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నాం. నర్సంపేటకు మరో 3500 ఇండ్లు మంజూరు చేసే బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగిస్తున్నాం. దేశంలో గొప్ప గొప్ప యూనివర్సిటీలను ఏర్పాటు చేసిన ఘనత జవహర్ లాల్ నెహ్రూ. దేశంలో సాగునీటి ప్రాజెక్టులను అందించిన ఘనత జవహర్ లాల్ నెహ్రూ. కమ్యూనికేషన్ ఇన్ పోర్ట్స్, కమ్యూనికేషన్ ఇన్ టెక్నాలజీ అని తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించబోతున్నాం.

హైదరాబాద్ నగరంలా వరంగల్ ను తీర్చి దిద్దుతాం. హైదరాబాద్ లా వరంగల్ కు ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎయిర్ పోర్టు నిర్మిస్తాం. మార్చి 31 లోగా వరంగల్ ఎయిర్ పోర్టు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు పనులు ప్రారంభిస్తాం.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం సంకల్పం తీసుకుంది. అందుకే అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే కార్యక్రమాలు చేపట్టాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు మహిళలను బస్సులకు యజమానులను చేశాం. పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్లు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నాం. కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తాం. 18 ఏండ్లు నిండిన ప్రతీ



ఆడబిడ్డకు చీర చేరాల్సిందే ఏ ఆడబిడ్డ తనకు చీర రాలేదు అనే మాట రావద్దు. అందరికీ చీరలు చేరేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలి. చదువుకున్న వాడే గుణవంతుడు.. ధనవంతుడు. చదువొక్కటే మన జీవితంలో మార్పు తీసుకొస్తుంది. అందుకే మీ పిల్లలను చదివించండి.. మీ పిల్లల చదువుకు కావాల్సిన వసతులు అందించే బాధ్యత నాది. మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. నిరుద్యోగ యువత బాగా చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి.

ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేయకండి.. ప్రజల మనసులు గెలుచుకోండి. గ్రామ సమస్యలపై అవగాహన పెంచుకోండి.. అభివృద్ధి చేసుకోండి. జూబ్లీహిల్స్ లో బీఆరెస్‌ను ప్రజలు బండకేసి కొట్టినా వాళ్లకు బుద్ధి రాలేదు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది. గ్రామాల్లో రాజకీయ కక్షలకు తావు ఇవ్వొద్దు. మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పని చేసుకునే వాళ్ళనే సర్పంచులుగా ఎన్నుకోండి.

మంచి వాళ్ళనే సర్పంచులుగా ఎన్నుకోండి. మీరు అండగా ఉంటే ఢిల్లీనైనా ఢీకొడతాం

# తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్‌కు రండి

(మొదటి పేజీ తరువాయి)

రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు.. అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు వివరించారు.

ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కి ఆహ్వానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి,స్వయంగా ఆహ్వానపత్రాన్ని అందచేసిన మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. సమ్మిట్‌కు ప్రత్యక్షంగా హాజరు కాలేకపోతున్నానని, గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆశిస్తున్నానని అదే విధంగా హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నాను అని ఆయన అన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ పనుల్లో విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఓయూ అభివృద్ధి పనులపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తొలుత అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం పనులకు సంబంధించిన వివిధ మోడళ్ల పవర్ పాయింట్ ప్రజంటేషన్లను సీఎం వీక్షించారు. హాస్టల్ భవనాలు, రహదారులు, అకడమిక్ బ్లాక్స్, ఆడిటోరియం నిర్మాణాలకు సంబంధించి పలు మార్పులు చేర్పులను సీఎం సూచించారు. యూనివర్సిటీ పరిధిలోని అటవీ ప్రాంతంలో పనులకు అర్బన్ ఫారెస్ట్రీ నిధులు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం సూచించారు. యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికే ఉన్న జల వనరులను సంరక్షిస్తూనే నూతన జల వనరుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. హాస్టల్, అకడమిక్ భవనాల నిర్మాణం విషయంలో వంద మంది విద్యార్థులుంటే అదనంగా మరో పది శాతం విద్యార్థులకు వసతులు ఉండేలా చూడాలని సీఎం తెలిపారు. విద్యార్థులు, సిబ్బంది భవిష్య త్తులోనూ ఎటువంటి అసౌకర్యానికి



గురికాకుండా నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంత మొత్తమైనా ఖర్చు చేసేందుకు వెనుకాడమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని చారిత్రక, వారసత్వ భవనాలను సంరక్షించాలని సీఎం సూచించారు. చారిత్రక ప్రాధాన్యం లేని పురాతన భవనాలకు భారీ మొత్తాలు వెచ్చించి మరమ్మతులకు చేసే బదులు నూతన భవనాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. సైకిల్ ట్రాక్‌లు, వాకింగ్ పాత్‌లతో పాటు ప్రతి పనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం తెలిపారు. ఉస్మానియా విద్యార్థుల పోరాట ప్రతిమను ప్రతిబింబించే చిహ్నాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

ఉస్మానియా యూనివర్సిటీని ఈ నెల 10వ తేదీన సందర్శించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అకడమిక్ బ్లాక్‌లు, హాస్టళ్లను పరిశీలిస్తానని సీఎం తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధి పనులకు సంబంధించి విద్యార్థులు, బోధనా సిబ్బంది అభిప్రాయాలు స్వీకరించాలని సీఎం అధికారులకు సూచించారు. తొలుత అభివృద్ధి నమూనాలు వారి ముందు ఉంచాలని.. తర్వాత వారి అభిప్రాయాలు తెలిపేందుకు డ్రాప్ బాక్స్‌లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వారి అభిప్రాయాలకు ప్రాధాన్యమిస్తూ ఈ నెలాఖరు నాటికి అభివృద్ధి ప్రణాళికలపై తుది నిర్ణయం ఖరారు కావాలని సీఎం తెలిపారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం తదితరులు పాల్గొన్నారు.

# మల్లా మన ప్రభుత్వమే వస్తది!

మొదటి పేజీ తరువాయి..

అధినేత కేసీఆర్ తెలిపారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా తాను దత్తత తీసుకున్న, తన గజ్వేల్ నియోజక వర్గ పరిధిలోని, ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచులు.. వార్డు మెంబర్లు శుక్రవారం కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారిని తన నివాసానికి సాదరంగా ఆహ్వానించి, గ్రామస్థుల సమష్టి మద్దతుతో ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించిన కేసీఆర్ వారికి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా తన వద్దకు వచ్చిన

గ్రామస్థులను, గుర్తుపట్టి పేరు పేరునా పలకరించి, వారి యోగ





క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం, మౌలిక వసతుల అందుబాటు, పండుతున్న పంటల పరిస్థితి గురించి పేరు పేరునా అడిగి కేసీఆర్ తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా... తెలంగాణలో గత బిఆర్ఎస్ పాలనలో గొప్పగా వర్ధిల్లిన గ్రామాల పరిస్థితిని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రకాలుగా దిగజారిన పరిస్థితిని, గ్రామస్థులు కేసీఆర్ దృష్టికి తెచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. నాడు విద్యుత్ సాగునీరు సహా వ్యవసాయాభివృద్ధికి కేసీఆర్ సీఎం గా అందించిన సహకారం, పల్లె ప్రగతికి కేసీఆర్ ప్రభుత్వం క్రమం తప్పకుండా విడుదల చేసిన నిధులు, గొల్ల కురుమ, ముదిరాజ్ బెస్త, గౌడ, పద్మశాలి సహా చాకలి మంగలి సబ్బండ కుల వృత్తులకు, దళిత బహుజన గిరిజన మహిళల కోసం ప్రత్యేకంగా అమలుచేసిన పథకాలు, అందించిన ఆర్థికసాయం... గురించి చర్చిస్తూ స్మరించుకున్నారు. క్రమం తప్పకుండా ఆసరా సహా సకల రకాల పింఛన్లు అందిన ఆర్థిక సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎంత గొప్పగా ఫరిడ విల్లిందో చర్చ జరిగింది.

ఈ సందర్భంగా సమావేశంలో ఉన్న ఒక గ్రామస్థుడు మాట్లాడుతూ.. "సార్ తమరి హయాం మా పల్లెలకు సువర్ణ యుగం... ఇప్పుడేముంది సార్...గోస మిగిలింది. అన్ని కులాలు అరిగోస పడుతున్నయి. ఏదైనా...పోగొట్టుకున్నంకనే అర్థమైతది.. సార్. మీరు వున్నప్పుడు తెల్వలె మీ విలువ.. ఇప్పుడు అర్థమైతాంది. మల్ల మీరొస్తే తప్ప తెలంగాణ పల్లెలకు మునుపటి కళ రాదు..మల్ల మీరే రావాలే... వస్తరు.. కాంగ్రెస్ ప్రభుత్వంల ఇగ మాగ్గూడ రోండెండ్లకే సరిపోయింది సార్..." అని అన్నారు.కాగా ఆయన వివరించినప్పుడు బాధతో పాటు నవ్వులు విరిసాయి.

అందుకు సమాధానంగా మాట్లాడిన కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ..." మనకు అన్ని కాలాలు



అనుకూలంగా వుండయి. కొన్ని కొన్ని సమయాలు కష్టాలు వస్తయి., వాటికి వెరవకూడదు. మల్లా మన ప్రభుత్వమే వస్తది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తయి., అప్పటిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దు., గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలె " అని కేసీఆర్ గ్రామస్థులకు వివరించారు.

" ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలి. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన పల్లె అభివృద్ధికి పాటుపడాలి.

ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దు.." అని కేసీఆర్ తెలిపారు.

ఈ సందర్భంగా వారికి జాతీయ అంతర్జాతీయంగా పల్లెల ప్రగతి కోసం గొప్ప వ్యక్తులు చేసిన కృషి గురించి కేసీఆర్ వివరించారు. బంగ్లాదేశ్‌కు చెందిన సామాజిక ఆర్థికవేత్త, స్వయం సహాయక బృందాల ఏర్పాటు కు స్ఫూర్తిదాత, ప్రొఫెసర్ యూనిస్ తో పాటు మన దేశానికే చెందిన అన్నా హజారే లాంటి దార్శనికుల గురించి వారి కృషిని వివరించారు. వారిని ఆదర్శంగా తీసుకుని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ పల్లెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా... నూతనంగా ఎన్నికైన ఎర్రవెల్లి గ్రామ సర్పంచి, నారన్నగారి కవితా రామ్మోహన్ రెడ్డి దంపతులు, ఆ గ్రామ ఉప సర్పంచ్ ఎద్మ సబితా కరుణాకర్ సహా వార్డు మెంబర్లు., నర్సన్న పేట గ్రామ సర్పంచ్ గిలక బాల నర్సయ్య సహా ఇరు గ్రామాలకు చెందిన ప్రముఖులు సమావేశంలో హాజరయ్యారు. వారిని కేసీఆర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాపార్టీ నేత మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితరులున్నారు.

# పోలీసులంటే మీకెందుకంత కక్ష రేవంత్ రెడ్డి గారు?

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కుంటున్నా పాలకులకు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదు. ఇది అత్యంత బాధాకరం, అమానవీయం.

రేవంత్ రెడ్డి పాలనలో పోలీసు ఆరోగ్య భద్రత గాలిలో దీపంగా మారింది. ప్రజల ప్రాణాలకు రక్షగా ఉండే పోలీసులకే రక్షణ కరువైన దిక్కుమాలిన పాలన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆపత్కాలంలో ఆదుకునే ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఆరోగ్య భద్రత పథకం లక్ష్యాన్ని నీరుగార్చుతుండటం హేయమైన చర్య. ఆంక్షలు, అరెస్టులతో నిత్యం పోలీసుల పహారా నడుమ పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి గారు.. ఇప్పుడు ఆ పోలీసుల జీవితాలతో చెలగాటం మాడటం దుర్మార్గం.

మీ రక్షణ కోసం వేల మంది పోలీసులను వాడుకుంటూ.. వారి కనీస హక్కులను కాలరాయడం మీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఎన్నికలకు ముందు ఏక్ పోలీస్ వ్యవస్థ తెస్తామని ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి గారు.. అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కారు. తమ సమస్యలు పరిష్కరించాలని, హక్కుల కోసం రోడ్డెక్కిన పోలీసులనే అరెస్టు చేయించి జైలు పాలు చేయడం, సస్పెండ్ చేయడం మీ అహంకారానికి నిదర్శనం. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే?

ఒకపక్క వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారు.. మరోపక్క పోలీసులకు రావాల్సిన సరెండర్ లీవ్ డబ్బులు, టీఏలు, స్టేషన్ అలవెన్సులు రాక మానసికంగా ఇబ్బంది పెడుతున్నారు. పోలీసులంటే మీకెందుకంత కక్ష రేవంత్ రెడ్డి గారు? తక్షణమే పెండింగ్ లో ఉన్న ఆరోగ్య భద్రత బకాయిలన్నీ చెల్లించి, నిమ్స్ తో పాటు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్, టీఏలు వెంటనే చెల్లించాలని, స్టేషన్ అలవెన్సులు నెల నెలా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# కేటీఆర్‌ది విషపూరితమైన ఆలోచన

(మొదటి పేజీ తరువాయి)

కొడుకు పరిశ్రమల శాఖ మంత్రిగా కావలసిన వారి దగ్గర ముడుపులు తీసుకొని భూములను కన్వర్షన్ చేశారు. ప్రభుత్వ భూములు వేలం వేశారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా వేలాది ఎకరాలు వేలం వేశారు.

ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌బి నగర్‌లోని దాదాపు 40 ఎకరాల స్థలాన్ని పివి రాజు ఫార్మా కంపెనీకి లీజుకు ఇవ్వడం జరిగింది. అక్కడ కెమికల్ ఫ్యాక్టరీ తోటి భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని అక్కడి ప్రజలు ఆందోళన కూడా చేశారు. ఈ కెమికల్ ఇండస్ట్రీని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది బిఆర్ఎస్ కాదా?

ఈ ఫైలుపై అయ్య కొడుకులు సంతకాలు చేయలేదా? ఏ పాలసీతో ఈ కన్వర్షన్ చేశారు. ఐడిపిఎల్ లో కూడా ఇదే విధంగా చేశారు. కేటీఆర్ కడుపునిండా విషమేఉంది. విషం కక్కడానికి కూడా ఒక హద్దు, అదుపు, పద్ధతి ఉంటుంది. కేటీఆర్ ది కడుపుమంట. విషపూరితమైన ఆలోచన. హిల్ట్ పాలసీపై బిజేపీ , బిఆర్ఎస్‌ది ఒకే డ్రామా. స్క్రిప్ట్ రాసేది ఒకరు. డెలివరీ చేసేది మరొకరు.

# జనన ధృవీకరణ గడవు వార్తలు అబద్ధం

**న్యూఢిల్లీ:** జనన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసేందుకు వచ్చే ఏప్రిల్ 27వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లుగా సామాజిక మాధ్యమాల్లో జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం ఖండించింది. వాట్సప్‌లో ప్రచారం అవుతున్న ఈ సమాచారం పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పింది.

ఈ తప్పుడు సందేశాన్ని ఎవరూ నమ్మవద్దని కోరుతూ పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది. జనన ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్‌ను గానీ, నిర్దేశిత గడువును గానీ జారీ చేయలేదని స్పష్టం చేసింది. ప్రజలు ఇలాంటి ధ్రువీకరణలేని సమాచారాన్ని షేర్ చేయొద్దని కోరింది. కచ్చితమైన సమాచారం కోసం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లలో చెక్ చేసుకోవాలని సూచించింది.

ఏదైనా అనుమానాస్పద సమాచారం ప్రజల దృష్టికి వస్తే వెంటనే ఫ్యాక్ట్‌చెక్ విభాగాం 91 8799711259 నంబర్‌కు వాట్సప్ ద్వారా లేదా మెయిల్ ద్వారా పంపాలని కోరింది.

# భారత్‌తో బంధం బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.

భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకరాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు.

రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.






## నాంచారిపేట బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బెల్లి మల్లేష్ యాదవ్

**మోటకొండూరు, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండలంలోని నాంచార్‌పేట బీఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బెల్లి మల్లేష్ యాదవ్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది వెంకట్ రాంరెడ్డి ,పైళ్ళసత్యనారాయణ రెడ్డి, ఎండి బషూర్, పైళ్ల దయాకర్ రెడ్డి, కప్పె మల్లేష్, కందడి రోషి రెడ్డి, మామిడి వెంకట్ రెడ్డి, గంధ మల్ల యాదయ్య, పోతగాని సత్యనారాయణ గౌడ్, పోతగాని వెంకటేష్ గౌడ్ కందడి బాల్ రెడ్డి బచ్చె పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బుడిగె బాలరాజు నామినేషన్

**మోటకొండూరు, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీలు బలపరిచిన ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా బుడిగె బాలరాజు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు




యెలంల సంజీవ రెడ్డి సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. మండలం లోని ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బుడిగె బాలరాజు సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీలు నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున ర్యాలీగా వచ్చి చాడ క్లస్టర్ నామినేషన్ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు.

## తేర్యాల ఇండిపెండెంట్ అభ్యర్థిగా పంజాల రమాదేవి బాలరాజు

**మోటకొండూరు,డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండలం లోని తేర్యాలలో బిఆర్ ఎస్, బి జే పి,సి పి ఐ బలపర్చిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పంజాల రమాదేవి బాలరాజు డప్పు చప్పులతో బారీ ర్యాలీ తీస్తూ అమ్మనబోలు లో



నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బి జే పి,సి పి ఐ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాటూర్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా జన్నే సిద్దులు



**మోటకొండూరు,డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండలంలోని మాటూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అబ్యర్థి జన్నె సిద్దులు నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయ కులు ఎల్లంల సంజీవరెడ్డి , మాటూరి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామా ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

**మోత్కూరు, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** మూడో విడత స్థానిక సంస్థల సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 3న సర్పంచ్ 21 వార్డు స్థానాలకు 11 మొత్తం 32 4న సర్పంచి 14 వార్డు స్థానాలు 60 5న




సర్పంచ్ 55 వాడు స్థానాలు188 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మండలం లోని 10 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ స్థానాలకు 90, 88వార్డు స్థానాలకు 259 నామినేషన్లు వేసినట్లు ఎంపీడీవో శుక్రవారం నాడు ప్రకటనలో తెలిపారు.





# ఎన్వోసీలు లేకుండా కోట్ల రూపాయల విలువ చేసే భూమి విక్రయం

- మహేశ్వరం రెవెన్యూ సర్వేనెంబర్ 461లో ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూమి
- ప్రభుత్వ భూమి అక్రమాలకు గురవుతున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- రైతులను మోసం చేసి తక్కువ ధరకే కోట్ల రూపాయల భూమిని విక్రయం చేసిన మహేశ్వరం బిఆర్ఎస్ నాయకులు
- మహేశ్వరంలో 19 ఎకరాల ల్యాండ్ ఆక్రమణ
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు
- పూర్తి విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం : మహేశ్వరం ఎమ్మార్వో

**మహేశ్వరం, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** ఎన్వోసీలు లేకుండా కోట్ల రూపాయల విలువ చేసే భూమి విక్రయం జరుగుతుండడం పట్ల మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ కు ఫిర్యాదు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ, భూదాన్, సీలింగ్ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారి నైనా వదిలేది లేదని మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ అన్నారు. మహేశ్వరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 461లో మొత్తం 128 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో అప్పటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ హయాంలో 19 ఎకరాల భూమికి సంబంధించి ఒక ఎక్స్ సర్వీస్ మన్ తోపాటు మహేశ్వరం ఎస్సీలు, కావలోని బాయి తండాకు చెందిన కొందరు గిరిజనులకు సీలింగ్ పట్టాలు ఇచ్చారు. ఎలాంటి ఎన్వోసీలు లేకుండా కోట్ల రూపాయల విలువ చేసే ఆ భూములను మహేశ్వరం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ చంద్రయ్య తోపాటు మరికొందరు బీఆర్ఎస్ నాయకులు విక్రయించాలని చూస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కేఎల్ ఆర్ మహేశ్వరం రెవెన్యూలోని సర్వేనెంబర్ 461లో 19 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములను సర్వేచేసి వివరాలను సేకరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మహేశ్వరంలో ఎకరం భూమి బహిరంగ మార్కెట్లో రూ.4 కోట్లు ధర పలుకుతుందని, అలాంటి విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేది లేదన్నారు. అవసరమైతే ఆక్రమణలకు గురైన ఎక్స్ సర్వీస్మెన్ల భూమిలో ఉన్న ప్రహరీని తొలగించాలని రెవెన్యూ అధికారులకు సూచామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూములను ఆక్రమించిన బీఆర్ఎస్ నాయకులపై విచారణ చేపట్టి చట్ట పరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని కేఎల్లార్ అన్నారు. రైతులకు మాయ మాటలు చెప్పి మోసం చేసి కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని తక్కువ ధరకు తీసుకొని కోట్ల రూపాయలకు భూమిని విక్రయిస్తున్నారని ఎంత జరుగుతున్న మహేశ్వరం రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయంగా ఉందన్నారు.

### మహేశ్వరం ఎమ్మార్వో అప్పల నాయుడు

మహేశ్వరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 461లో 19 ఎకరాల భూమికి సంబంధించిన భూమి ఆక్రమణ జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని వెంటనే పూర్తి విచారణ జరిపి బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో అప్పల నాయుడు అన్నారు. ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మహేశ్వరం ఎమ్మార్వో తెలిపారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లపై ఆత్మ బలిదానానికి పాల్పడిన సాయి ఈశ్వరచారి ఆత్మహత్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి

**- మండల బీసీ జేఏసీ డిమాండ్**




**మోత్కూరు, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** బీసీలను 42% రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి దొంగ రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిందని మండల బీసీ జేఏసీ నాయకులు ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 04న. సంగారెడ్డి జిల్లా పరిధిలోని.సాయి ఈశ్వర ఆచారి అనే యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మ బలిదానానికి పాల్పడి చికిత్స పొందుతూ మరణించిన సాయి ఈశ్వర చారి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం నాడు మండల బీసీ జేఏసీ నాయకులు రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా పలువురు బీసీజేఏసీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలియపరచి మళ్లీ పాత పద్ధతి చేపట్టడంతో మనస్థాపానికి గురై బీసీ సామాజిక వర్గానికి చెందిన సాయి ఈశ్వరచారి అనే యువకుడు తీవ్ర మనస్థాపానికి గురై తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మ బలిదానానికి పాల్పడటంతో అతని కుటుంబ సభ్యులు హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చేర్పించారని, చికిత్స పొందుతూ శుక్రవారం ఆకాల మృతి చెందారని తెలిపారు. బీసీలకు 42% జాప్యానికి కారణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే నిర్లక్ష్యం వల్ల ఈశ్వరాచారి ఆత్మ బలిదానానికి పాల్పడ్డారని ఆయన బలిదానానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబానికి సాయి ఈశ్వరచారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, 3 కోట్ల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎన్నికలను తక్షణమే నిలిపివేసి, 42% రిజర్వేషన్లతో ముందుకు వెళ్లాలన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎస్సీ ఎస్టీ బీసీ యువకులే ఆత్మహత్యలకు పాల్పడ్డారని , నేడు అదే తరహాలో. బీసీ బిడ్డలు ఆత్మ బలిదానాలు కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూసుకోవాలని కోరారు.ఈశ్వర చారి కుటుంబానికి న్యాయం జరగకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.అవిశెట్టి ఆవలిమల్లు, కలిమెల నర్సయ్య, ఎడ్ల నరేష్ , పోచం సోమయ్య బయ్యని పిచ్చయ్య, చాపల అంజయ్య , జంగ శ్రీను శివార్ల శ్రీనివాస్ యాదవ్ , అన్నెపు వెంకట్ , మోత్కూరి బ్రహ్మచారి, మెంట నగేష్ పోలినేని, స్వామి రాయుడు, బొల్లు యాదగిరి, గొలుసుల దుర్గయ్య, సజ్జనం మనోహర్ ,మన్యం మంజయ్య, పల్లపు సమ్మయ్య, సత్యనారాయణ , బుర్ర యాదయ్య, కొంపెల్లి చంద్రమౌళి , జిట్టగౌతమ్ మరిపెల్లి చంద్రయ్య, బరిగల నారాయణ, గుంటూజు శేఖర్ , శ్రీరాములు, పట్టూరి అంజయ్య, బుర్ర నర్సయ్య, బోయిని ఉప్పలయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# అడ్డగూడూరులో జోరుగా నామినేషన్ల కొలహాలం..

**అడ్డగూడూర్, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** అడ్డగూడూరు మండల కేంద్రంలో స్థానిక సర్పంచుల ఎన్నికలలో భాగంగా మూడో విడతలో జోరుగా సర్పంచి, వార్డ్ మెంబర్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దండంపల్లి భానుమంజుల సైదులు, టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పూజారి వనజ సైదులు గౌడ్, కాంగ్రెస్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కడారి ఉమా రమేష్, లక్ష్మీదేవి కాలువ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వల్లంబట్ల రమాదేవి పూర్ణచంద్రరావు , గోవిందాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోలిశెట్టి బాలశౌరి, చౌళ్ల రామారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మందుల మనీషా సోమన్న, టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మందుల రేణుక కిరణ్ , లక్ష్మీదేవి కాలువ కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర అభ్యర్థిగా బండి మంగతాయారు నరసింహ స్వామి, టిఆర్ఎస్



సర్పంచ్ అభ్యర్థిగా నక్క సురాంబా అబ్బయ్య, మానాఈకుంట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కడారి శ్రీనివాస్ , టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా దేశబోయిన నాగయ్య ,బొడ్డుగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొట్టేపాక నాగయ్య అదేవిధంగా పలు గ్రామాల నుండి సర్పంచి వార్డ్ మెంబర్ల నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నేడు గల్లీలో దోస్తీ కదుతున్నాయి. తమ ప్రత్యర్థులను ఓడించేందుకు ఒక్కటై పోటీ చేస్తున్నాయి. ఇందుకు నిదర్శనమే యాదాద్రి భువనగిరి జిల్లా "అడ్డగూడూరు గ్రామపంచాయతీ".ఈ ఎన్నికల్లో తమ బలాలను నిరూపించుకునేం దుకు అభ్యర్థులు ఒకరికి మించి ఒకరు ఎత్తుగడలు వేస్తున్నారు. అడ్డగూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ '(జనరల్ మహిళ)' కావడంతో అధికార పార్టీ నుండి ఆశాహులు ఎక్కువ య్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించిన కడారి ఉమరమేష్ కు పార్టీ టికెట్ రాకపోవడంతో అసమ్మతి కాంగ్రెస్ వర్గంతో కలిసి బీజేపీతో పొత్తు పెట్టుకుని శుక్రవారం నామినేషన్ వేశారు.నిత్యం బిజెపిని విమర్శించే కాంగ్రెస్ నాయకులే నేడు ఆ పార్టీతోచివరి రోజు కావడంతో పోటాపోటీగా నామినేషన్లు వేయడం జరిగింది.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. సేవ చేసే భాగ్యం కల్పించండి


- భార్య గెలుపుకోసం విస్తృత ప్రచారం
- అధికారం ముఖ్యం కాదు అభివృద్ధి ముఖ్యం
- ఆడపిల్లల పిల్లలకోసం తోచిన సహాయం చేస్తా
- సర్పంచిగా వెంకటమ్మను గెలిపించండి
- నోముల మల్లయ్య గౌడ్

**ఆత్మకూరు(ఎం),డిసెంబర్05(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో సీపీఎం పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ గెలుపుకోసం ఆమె భర్త మల్లయ్య గౌడ్ నిరంతరం శ్రమిస్తూ వాడ వాడలో గమ్యం చేరేంతవరకు శ్రమిస్తున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో సేవ చేసే భాగ్యం మాకు ఇవ్వండి ఊరిని అభివృద్ధి పథంలో నడిపిస్తాం ఆడపిల్లల పెళ్లిల్ల కోసం తోచిన సహాయం అందిస్తాం అందరిని కలుపుకుని ఊరిని మరింత అభివృద్ధి చేసుకుందాం మాట ఇస్తున్నాం కత్తెర గుర్తుపై ఓటు వెయ్యండి వెంకటమ్మను గెలిపించండి ఊరి అభివృద్ధి బాధ్యతను తీసుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి,మండల సెక్రెటర్ లోడి రాజేందర్ గౌడ్, రాంరెడ్డి, మహేష్, సైదులు, ఎల్లేష్, అశోక్, దేవేందర్, ప్రసన్న,శ్రీను, కంట్లం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా గుంటి పెరుమాండ్ల జాతర

### ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** అతి పురాతనమైన గుంటి పెరుమాండ్ల స్వామి (శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కట్టకింది జాతర) జాతర మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు చింత సునీల్, సురేష్ ల వైదిక నిర్వహణలో ఉదయం నుండి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలతో అలంకరించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎకిన్ పూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి రథోత్సవం లాగడానికి భారీ సంఖ్యలో భక్తులు పోటీపడి స్వామివారి రథం పై నుండి అర్చకులు వేసే 2 లడ్డూలను దక్కించుకున్నారు. ఈ లడ్డు దొరకడం అదృష్టమని ఈ లడ్డు తినడం ద్వారా పెళ్లి కాని వారికి పెళ్లి అవ్వడం పెళ్లయిన వారికి పిల్లలు కలగడంతో పాటు స్వామివారి అనుగ్రహంతో సంతానం సకల శుభాలు కలుగుతాయని ప్రతీక. అనంతరం ప్రతి ఏటా రథోత్సవానికి ముందు ఎక్కడినుండి వస్తుందో తెలియదు కానీ స్వామివారి గరుడ పక్షి సమయానికి ఆలయ ప్రాంగణంలో ఆకాశంలో భక్తులకు కనిపించే దూరంలో గరుడ పక్షి ఆ గమనం దర్శనం తర్వాత రథోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రథోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఆలయ ప్రాముఖ్యత గురించి అర్చకులను, గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి ఆలయానికి వచ్చే కోరుట్ల యకిన్పూర్ గ్రామాల ప్రధాన త్రోవా ఆక్రమణలకు గురైందని గ్రామ ప్రజలు పేర్కొనడంతో తప్పకుండా అట్టి రహదారిని పూర్వం ఎలాగా ఉందో అలాగే అధికారులతో మాట్లాడి చేపిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు జాతర ఉత్సవాలలో పాలుపంచుకున్న గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు మహిళలకు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ పురోహితులు శంకర్ శర్మ వైదిక నిర్వహణలో ఫణీంద్ర శర్మ, అరుణ్ శర్మ, కౌశిక్ చారి, మధు, నరేందర్, ప్రవీణ్, సురేష్ ,సునీల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కాశిరెడ్డి మోహన్ రెడ్డి,, కథలాపూర్ శ్రీనివాస్, పట్టాపురం యాదగౌడ్, చెట్ల చిన్న మల్లయ్య, కల్లెడ రామ్, జాగిలం భాస్కర్, ఆరెల్లి స్వామి, శనిగారపు పెద్ద భూమయ్య, పొన్నం రమేష్, శనిగారపు లింగం, రాజేష్, నరసయ్య, చిట్యాల నారాయణ, గణేష్ గంగారెడ్డి గణేష్ సభ్యులతోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలలో ముందుకు వచ్చిన యువకిరణం

### నేదునూర్‌లో 21 ఏళ్ల యువకుడు నామినేషన్ దాఖలు

**మహేశ్వరం, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం నేదునూర్ గ్రామంలో 21 ఏళ్ల యువకుడు కార్తికేయన్ అలియాస్ సందీప్ 7వ వార్డ్‌కు నామినేషన్ దాఖలు చేయడం గ్రామస్థులలో చర్చనీయాంశంగా మారింది. అత్యల్ప వయసులోనే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా సందీప్ నిరూపిస్తున్న వినూత్న ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరి ప్రశంసలను అందుకుంటున్నాయి.నేదునూర్ యువతలో మంచి ఆదర్శంగా నిలుస్తున్న సందీప్, తన చిన్న వయసులోనే రాజకీయ సంక్షిప్తతను తీసుకుని, ప్రజాప్రతినిధిగా గెలవాలని లక్ష్యంతో ముందుకెళ్తున్నాడు. ఈ క్రమంలో గ్రామ ప్రజల నుంచి గట్టి ప్రాతినిధ్యం పొందేందుకు సందీప్ సాంకేతికంగా, సామాజికంగా కార్యాచరణలు ప్రారంభించగా, స్థానిక నాయకులు, గ్రామస్తులు అతనికి ప్రశంసలు తెలుపుతున్నారు.సందీప్ ఈ అవకాశం ద్వారా యువతలో రాజకీయాల్లో సాన్నిహిత్యం పెంపొందించడానికి దోహదపడుతుందని గ్రామానికీ మంచి చేయలనే ఆశయంతో ముందుకు అడుగులు వేస్తున్నారు . స్థానిక ఎన్నికల్లో అతని ప్రాతినిధ్యం, భావితరాలకు మంచి మార్గదర్శకం అవుతుంది అనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి.



## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య):** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ కుమారి మీనాక్షి నటరాజన్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు శుక్రవారం రోజు హైదరాబాద్‌లో మర్యాద పూర్వక ముగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కుమారిమీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు.



# విద్యార్థుల దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలి

### నల్లగొండ మేత్రసన అధిపతి బిషప్ దామన్ కుమార్

**మోత్కూరు, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని నల్లగొండ మేత్రసన



అధిపతి బిషప్ దామన్ కుమార్ కోరారు. శుక్రవారం నాడు స్థానిక సేక్రేడ్ హార్ట్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆ పాఠశాల యాజ మాన్యం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిషప్ ధామన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచేవిద్యార్థులను అన్ని




రంగాలలో రాణించేం దుకు, ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు ప్రోత్సహించాల న్నారు. అనంతరం విద్యార్థులు వేసిన 430 ప్రాజెక్టులను ఆయన స్వయంగా తిలకించి వారి నైపుణ్యాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో ఈ పాఠశాలలో



నిర్వహించడంతోపాటు విద్యార్థులను ప్రోత్సహించి, వాళ్లు దాగి ఉన్న ప్రతిభను గుర్తించాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పూర్వ ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి, ఫార్మసీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ నాగరపు లింగయ్య , పూర్వ విద్యార్థి సూర్య మురళి , పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్, ఎం తానయ్య ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సిరబోయిన మల్లేష్ యాదవ్ సస్పెన్షన్

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్

**మోటకొండూర్, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిరబోయిన మల్లేష్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ నుండి 7 సంవత్సరాల పాటు టీపీసీసీ ఆదేశాల మేరకు సస్పెన్షన్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ప్రకటించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిరబోయిన మల్లేష్ యాదవ్ గతంలో కూడ కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతూ అంతర్గంతంగా బి ఆర్ ఎస్ పార్టీకి సహకరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఓటమికి కారకులవ్వడమే కాకుండా ప్రస్తుత సర్పంచ్ ఎన్నికలలో కూడ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థికి బహటంగా సహకరిస్తున్నారనే నెపంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం నిర్ణయం తీసుకున్నారని గంగాపురం మల్లేష్ తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలో నైన పార్టీ అభ్యర్థులకు కాకుండా ఇతర పార్టీ అభ్యర్థులకు సహకరించేవారిని కూడ పార్టీ సస్పెన్షన్ చేస్తుందని గంగాపురం మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కొంతం మోహన్ రెడ్డి, ఇల్లందుల మల్లేష్, బుగ్గ కొమురయ్య, కంకల ఎలేందర్, రేగు శ్రీనివాస్, జూకంటి మధు, భూమండ్ల అశోక్, ఆలేటి ఉమేష్, బుగ్గ మహేష్, బాల్ద సిద్దులు, జల్తారు రాజు తదితరులు పాల్గొన్నారు.






## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు

### -ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 05 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నరని ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో రోజురోజుకు సర్పంచ్ అభ్యర్థుల పెరుగుతున్న మద్దతు అధికారం లో ఉండడంవల్ల ప్రజా ప్రభుత్వం నుండి అధిక నిధులు విడుదల అవుతాయని అందువల్ల ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు వేసి గెలిపించాలని ఆయన కోరారు.



## రాఘవపురం సర్పంచ్‌గా గెలిపించండి

### -సర్పంచ్ అభ్యర్థి ఎరుకుల యతీశ్వర్ గౌడ్

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 05 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం రాఘవపురం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎరుకుల యతీశ్వర్ గౌడ్ ఇంటింటా తిరుగుతూ ఓటర్లతో



మమేకమై కత్తెర గుర్తు పై ఓటేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్,పార్టీ నాయకులు,యువత,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిపించండి..

### ఊరుకి సేవ చేసే భాగ్యం కల్పించండి

### -సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య గౌడ్

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 05 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం రహీంఖాన్ పేట బీజేపీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య



గడపగడప తిరుగుతూ ఓటర్లతో మమేకమై కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు, యువత,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిపించండి

### అధికారంలో ఉన్నాం.. ఊరుని అభివృద్ధి చేసుకుందాం..

### -సర్పంచ్ అభ్యర్థి సూగూరి స్రవంతి హరిబాబు గౌడ్

**ఆత్మకూరు(ఎం),డిసెంబర్ 05 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని పల్లెపహాడ్ గ్రామ సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు గెలిపించాలని గడప గడపకు తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం



చేశారు.వారు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికీ అందజేస్తానని గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎగ్గిరి యాదగిరి ఓబీసీ మండల అధ్యక్షులు ఉప్పలయ్య గౌడ్, లింగయ్య, బిక్షపతి,మాజీ సర్పంచ్ వెంకటేష్, కో ఆప్షన్ మెంబర్ యూసుఫ్, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి

**-సర్పంచ్ అభ్యర్థి రమణమ్మ నర్సిరెడ్డి**

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 05 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తుమ్మల రమణమ్మ నర్సిరెడ్డి ఇంటింటికి తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.గెలిపిస్తే తిమ్మాపురం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమయ్య ,మహేందర్ రెడ్డి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి సర్పంచ్‌గా మళ్ళీ గెలిపించండి

**మరింత అభివృద్ధి చేసి చూపిస్తా**

**-సర్పంచ్ అభ్యర్థి కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి**

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 05(వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని సర్వేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఇంటింటికి తిరిగి కత్తెర



గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. గెలిపిస్తే సర్వేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రవి విజయ్ దశరథ సిద్దులు మొగిలయ్య రాంచంద్రయ్య నర్సింహా వెంకటేష్ రాజు స్వామి అరుణమ్మ యాదమ్మ అలివేల పిచ్చమ్మ రంగమ్మ లక్షమమ్మ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేటి రామస్వామి కుటుంబాన్ని పరామర్శించిన బీసీసంఘం నాయకులు

ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 05 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ జర్నలిస్ట్ (టి.యు డబ్ల్యూ జే ఐ. జే.యు) రాష్ట్ర కమిటీ సభ్యులు, సాక్షి మోత్కూరు రిపోర్టర్ ఎలిమినేటి జాహంగీర్ పితృవియోగం ఎలిమినేటి రామస్వామి ఇటీవల ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల



మోత్కూరు సబ్..డివిజన్ బీసీ సంఘం నాయకులు శుక్రవారం నాడు సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి, జాహంగీర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చేపూరి అనిల్, గుండు ప్రసాద్, కాంబోజు మహేందర్, బయ్యని రాజు, పసల మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

**కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి వోడ్నాల రామారావు**

కోరుట్ల, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య): జనసేన పార్టీ అధినేత అయిన కొణిదెల పవన్ కళ్యాణ్‌ని ఇటీవల మన తెలంగాణలో ఉన్న ప్రతిపక్ష అధికార పక్ష నాయకులు నోటికి ఎంత వస్తే అంత తనను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు ఇది కరెక్ట్ కాదని కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ



సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. తక్షణమే ఎవరైతే నాయకులు పవన్ కళ్యాణ్‌ని కించపరిచే విధంగా మాట్లాడారో వాళ్ళందరూ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని జనసేనకులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ వోడ్నాల రామారావు, చిలివేరి సాయి కృష్ణ ,మాసం విజయ్ కుమార్, దాసోహం అనిల్, రాజేందర్, శశి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు కోక బిక్షం**




మోత్కూరు, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య): ఈనెల 11,14,17 తేదీలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగే సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న బి.ఆర్.ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్.) జిల్లా నాయకులు కోక బిక్షం అన్నారు. శుక్రవారంనాడు ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక వాగ్దానాల ప్రజలకు హామీలు ఇచ్చి నేడు అధికారం లోకి వచ్చి రెండేళ్లు అవుతున్నప్పటికీ అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ప్రధానంగా మహిళలకు నెలకు 2500 రూపాయలు, ప్రస్తుత ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్ 2000 రూపాయలను , 4000 రూపాయలకు 4000 రూపాయలు పెన్షన్ ను 6000 రూపాయలకు , 18 ఏళ్లు నిండిన యువతి లకు స్కూటీ,లను కళ్యాణ లక్ష్మి లక్ష 16 వేల రూపాయలకు తోడుగా తులం బంగారం ఇస్తామని హామీలు ఇచ్చి ప్రజల మోసం చేశారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని , ఆ హామీలను అమలు చేయాలంటే రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ నుంచి పోటీ చేసే సర్పంచ్,, వార్డు స్థానాల అభ్యర్థులను గెలిపిస్తే ప్రభుత్వానికి సెగ తాకుతుందని, తద్వారా ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారమైవుతాయని తెలిపారు.

# నవ జాత శిశువుల మరణాలపై పట్టింపేది?

**- కొడారి వెంకటేష్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక, జిల్లా నాయకులు**





భువనగిరి, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లాలో నవజాత శిశువుల మరణాలు, సంక్షేమంపై సంబంధిత అధికారులకు పట్టింపు లేదని బాలల హక్కుల పరిరక్షణ వేదిక (సిఆర్‌పిఎఫ్) జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో నవజాత శిశువులను ఆరు బయట, చెత్తకుప్పల్లో, అటవీ ప్రాంతాల్లో వదిలి వేసే సంఘటనలు మానవత్వానికి మచ్చ తెస్తున్నాయని ఆయన అన్నారు. గతంలో తుర్కపల్లి మండలం లోని వేల్పల్లి వెంకటాపురం అటవీప్రాంతం లో శిశువును వదిలివేసిన సంఘటన, భువనగిరి జిల్లా కేంద్రంలోని రామస్వామి హోటల్ ముందు నవజాత శిశువును కుక్క నోట కరుచుకుని తీసుకెళ్ళిన సంఘటన, బాబు జగ్జీవన్ రామ్ భవనం ముందు నవజాత శిశువును కుక్కలు కొరికి తిన్న సంఘటనలు, గురువారం భువనగిరి శివారులోని వెంచర్ లో మూడు రోజుల ఆడ శిశువును వదిలివేసిన సంఘటనలు చూస్తుంటే మనిషన్న వాడు మాయమై పోతున్నాడనిపిస్తుందని ఆయన అన్నారు. వీటికి తోడు జిల్లాలో యదేచ్చగా లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలు, చట్ట విరుద్ధంగా అబార్షన్లు జరుగుతున్నా సంబంధిత అధికారులు సరియైన పద్ధతిలో స్పందించడం లేదని, సంఘటన జరిగిన సమయంలో మాత్రమే హడావిడి చేయడం, ఆ తర్వాత అంతా మామూలే అన్నట్టు వ్యవహరించడం విచారించదగ్గ విషయమని ఆయన అన్నారు. బాలల హక్కులు హరించేపై సంఘటన లకు కారణమైన వారిని ఇంతవరకూ గుర్తించకపోవడం, గుర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల భవిష్యత్తు లో మరిన్ని సంఘటనలు జరిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్- 20 ప్రకారం బాలలకు జీవించే హక్కు ఉందని, ఆ హక్కులను కాపాడటం కోసం మన సమాజంలో అనేక వ్యవస్థలు ఉన్నాయని, అవికూడా సంఘటనల పై సరియైన రీతిలో స్పందించడం లేదని ఆయన ఆరోపించారు.

బాలల హక్కుల రక్షణ, సంరక్షణ కోసం అంగన్వాడీ వ్యవస్థ, ఆశా వర్కర్లు, చైల్డ్ లైన్, శిశు గృహ, బాల సదనం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీ డబ్ల్యూ సి), ఉమెన్ హబ్, సఖి, బాలల సంరక్షణ అధికారి (డి సి పి ఓ), జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి (డి డబ్ల్యూ ఓ), పోలీసు వ్యవస్థ (షీ- టీం, ఎస్వోటీ ), జిల్లా కార్మిక శాఖ, మరియు రెవెన్యూ శాఖల అధికారులు బాలల రక్షణ, సంరక్షణకు, వారి హక్కులు కాపాడుటకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.





## దాచారం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కర్నే జ్యోతి వీరేశం..

మోత్కూరు, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య): మోత్కూరు మండలం దాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కర్నే జ్యోతిబి వీరేశం శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, గ్రామంలోని బొడ్రాయి వద్ద, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్నె జ్యోతిబివీరేశం మాట్లాడుతూ తనను గ్రామస్తులు సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.తాను నాయకురాలిని కాదని, ప్రజల సేవకురాలినని, తనపై నమ్మకం ఉంచి గ్రామస్తులు వారి అమూల్యమైన ఓటు తనకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

## పాడిచేడు శివారులో బైక్ ప్రమాదం యువకుడు మృతి

మోత్కూరు, డిసెంబర్ 05 (వార్తా వేదిక సూర్య): మోత్కూరు మండలం పొడిచేడు గ్రామ శివారులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. శాలిగౌరారం మండలం ఎన్.జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన కదారి సైదులు (21) బైక్‌పై (T+8 +0881)ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. .వడ్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌బి బైక్‌ను ఢీకొట్టడంతో సైదులు తీవ్రంగా గాయపడ్డారని స్థానికులు తెలిపారు. వెంటనే అతడిని నార్కట్ పల్లి కామినేని ఆస్పత్రికి తరలిం చారు.





అయితే చికిత్స కోసం తరలించే సమయంలోనే అతడు ప్రాణాలు కోల్పోయాడు .సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి నిజమైన కారణం ట్రాక్టర్ ఢీకొట్టిందా ....లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సమా చారం అందుకున్న మృతుని బంధువులు కన్నీరమున్నీరు అవుతున్నారు. అందరిని కలుపుకుపోయే సైదులు మృతితో ఎన్.జి కొత్తపల్లి గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.





## వార్డ్ మెంబర్‌గా దీవించండి

**నాలుగో వార్డ్ స్వతంత్ర అభ్యర్థిగా దానప్ప గారి యాదగిరి**

మహేశ్వరం, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య): మహేశ్వరం గ్రామ పంచాయతీ నాలుగో వార్డ్ అభ్యర్థి యాదగిరిని దీవించండి, వార్డు అభివృద్ధికి పథకంలో నడిపిస్తానని స్వతంత్ర అభ్యర్థి దానప్పగారి యాదగిరి అన్నారు, మహేశ్వరం గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ మెంబర్గా స్వతంత్ర అభ్యర్థి దానప్పగారి యాదగిరి నామినేషన్ దాఖలు చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో దానప్ప గారి వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో సర్పంచ్ అభ్యర్థి నీలం నరేందర్ గులాబీ తీర్థం

వలిగొండ, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య): వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గోపరాజు పల్లి మాల మహానాడు మండల మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు నీలం నరేందర్ గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, గ్రామ సేవకునిగా పనిచేస్తానని, ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రచార కార్యదర్శి గాజుల ఆంజనేయులు, మత్స్యగిరి గుట్ట మాజీ ఆలయ ధర్మకర్త గుండు స్వామి, మాజీ సర్పంచ్ సంగిశెట్టి లక్ష్మమ్మ చంద్రయ్య, పార్టీ నాయకులు సంగపాక స్వామి,నీలం రాములు, వడ్డబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా..

**దాసిరెడ్డిగూడెం సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ రాపోలు సహజ**

వలిగొండ, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య): తనను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ రాపోలు సహజ అన్నారు కాంగ్రెస్, బిజెపి పార్టీలు బలపరిచిన అభ్యర్థి సహజ శుక్రవారం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి



సమస్యలు ఉన్న తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆదన్నారు అదేవిధంగా గ్రామంలో కోతుల బెడద అధికంగా ఉన్నందున తాను గెలవగానే కోతులను గ్రామంలో లేకుండా పట్టిస్తానని అన్నారు. అలాగే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయిస్తానని ఇంకా రేషన్ కార్డులు లేనివారికి రేషన్ కార్డులు పెన్షన్లు రోడ్లు లేని కాడ సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ సౌకర్యాన్ని చేపడుతానని సహజ అన్నారు. విద్యావంతురాలు నైన నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఎలాంటి అవినీతికి తావు లేకుండా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులు పాలు రాజయ్య, గోదా అచ్చయ్య, బందారపు రాములు, దేవరపల్లి భూపాల్ రెడ్డి, రావుల పద్మా రెడ్డి, దంతూరి పరమేష, పాశంసత్తిరెడ్డి, కొమురెల్లి ప్రవీణ్ రెడ్డి, రాపోలు అనిల్, సునీల్ కోనపురి లింగస్వామి, నాగేష్, బాలగోని సూరి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బుడిగె బాలరాజు నామినేషన్

మోటకొండూరు, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య): సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీలు బలపరిచిన ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా బుడిగె బాలరాజు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెలంల సంజీవ రెడ్డి సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు.





మండలంలోని ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బుడిగె బాలరాజు సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీలు నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున ర్యాలీగా వచ్చి చాడ క్లస్టర్ నామినేషన్ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు.



www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

**- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నామని జగన్నాధం**

గట్టుప్పల, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య): ఈ నెల 11 న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి నామని జగన్నాధం ఓట్లర్లను కోరారు ఇంటింటి ప్రచారంలో అందుబాటులో ఉంట తనను ఆశీర్వదించాలని కోరారు.సర్పంచ్ అభ్యర్థి నామని జగన్నాధం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని వర్గాల పేద ప్రజలందరికీ నిరంతరం సేవ చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి.సేవ చేస్తానాని గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.. గ్రామంలో ఉన్న పెద్దలు యువకులు. మహిళలు తనకు సీరియల్ నెంబర్ 5 లేడి పర్సు గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామని జగన్నాధంను గెలిపించాలి

**- కాంగ్రెస్ పార్టీ యువ నేత దోర్నాల భరద్వాజ్**

గట్టుప్పల, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య): గట్టుప్పల గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నామని జగన్నాథం ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ యువ నేత దోర్నాల భరద్వాజ్ తెలిపారు.సీరియల్ నెం.5 లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలందరిని కోరారు.గ్రామంలో అందుబాటులో ఉంటూ నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తున్న నామని జగన్నాథం గారిని గెలిపించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భిమనపల్లి రామయ్యను గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్**

గట్టుప్పల, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య): మండలంలోని నామాపురం గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి భిమనపల్లి రామయ్య ను గెలిపించాలని శుక్రవారం ఇంటింటి ప్రచారం లో ఓటర్లను కోరారు.కాంగ్రెస్



మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్ కాంగ్రెస్ అభ్యర్థి బిమనపల్లి రామయ్యతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అభ్యర్థి బిమనపల్లి రామయ్య మాట్లాడుతూ గ్రామంలో ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్

నల్లగొండ,డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య): ఓ రైతు నుండి సుమారు రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ ను ఏసీబీ అధికారులు గురువారం రాత్రి పట్టుకున్నారు. గట్టుపల్ మండలం, తెరట్పల్లి గ్రామానికి చెందిన ఒక అక్రమ రిజిస్ట్రేషన్ పై సమాచార హక్కు చట్టం కింద బాధితులు వివరాలు కోరగా అందుకు గాను సుమారు రూ.20 వేలు డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. బాధితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ బాలాపూర్ లోని తన నివాసంలో అధికారులు పట్టుకున్నారు.







# సాయి ఈశ్వరాచారి మరణానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదే...

**కేంద్రం-రాష్ట్రం ప్రభుత్వాల లక్ష్యం ఒకటే**

**బీసీలకు అన్యాయం చేయడం.**

**బీసీ ప్రజా ప్రతినిధులు రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలి.**


**బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ**

నల్లగొండ,డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య): తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందని, బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి మరణానికి కాంగ్రెస్ పార్టీకి పూర్తి బాధ్యత అని బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి పందుల సైదులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్ధన్ గౌడ్ ధ్వజమెత్తారు.

బహుజన వర్గాల బిడ్డ సాయి ఈశ్వరచారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోసాలను ఎండగడుతూ అగ్ని కి ఆహుతై, అతని మరణానికి కారణమైన బిజెపి, కాంగ్రెస్ మోసపూరిత విధానాలను నిరసిస్తూ స్థానిక నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42% రిజర్వేషన్లు హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఘరానా మోసం చేసిందని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ నేడు గతంలో ఉన్న 23 శాతాన్ని కూడా ధిక్కరించి 17 శాతానికి తగ్గించి స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహించ డానికి సిద్ధపడడండం బీసీ సమాజాన్ని మోసం చేయడమేనని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ పూర్తి చేయకుండా అడ్డుపడుతున్నందుకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసినందుకే సాయి ఈశ్వర చారి బిసి బిడ్డ అగ్నికి ఆహుతై ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు.ఆనాడు తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ ఆచారి ఆత్మహత్య చేసుకొని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదాదని,నేడు సాయి ఈశ్వరాచారి ఆత్మహత్య చేసుకొని తెలంగాణ బీసీ వర్గాల్లో ఒక విషాదాన్ని మిగిల్చాడన్నారు.

ఆత్మహత్యలతో తెలంగాణ చాలామంది యువకులను కొల్పోయారు.సాయి ఈశ్వర చారి మరణించడం అంటే తన వర్గాల పట్ల ఎంత ప్రేమ, ఎంత ధైర్యం ఉంటే ఆత్మహత్య కు ఒడిగడుతారో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలన్నారు. ఆత్మహత్యలతో తెలంగాణ చాలామంది యువకులను కొల్పోయామని, ఆత్మహత్యల ద్వారా మన లక్ష్యాన్ని చేరుకోలేవని యువత బిసి సమాజం గమనించా లన్నారు.తెలంగాణ రాష్ట్రం కోరుకున్నది సామాజిక న్యాయమని 12 ఏండ్లలో కనీసం అటువైపుగా అడుగులు పడలేదన్నారు.ఆధిపత్య వర్గాలకు చెక్ పెట్టేవిధంగా మన కార్యచరణ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఉధ్యమాన్ని ప్రారంభిస్తున్నం, కార్యచరణ మర్చిపోతున్నా మని, మిలియన్ మార్చ్ తరహాలో కార్యచరణతోనే బీసీల రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక ఉధ్యమ నాయకులలో తెగువ రావాల్సిన అవసరం ఉందన్నారు.అమ్ముడూపోని నాయకత్వం బీసీ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్నారు. సాయి ఈశ్వరా చారి మరణం 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఎక్కడని ప్రశ్నిస్తుందని,ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారంలో ఉన్న బీసీ మంత్రులు బీసీ ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు సిగ్గు తెచ్చుకొని రాజీనామా చేసి బీసీ ప్రజల ప్రక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గజ్జి అజయ్ కుమార్ యాదవ్,బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ కర్నాటి యాదగిరి,బిసి పట్టణ చైర్మన్ పుట్టా వెంకన్న,బీసీ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ చిలక రాజు సతీష్,చిలుకరాజు చెన్నయ్య,బీసీ జేఏసీ పట్టణ వైస్ చైర్మన్ చెన్నోజు రాజు,బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు గడగోజు విజయ చారి, జాయింట్ సెక్రటరీ అనంత నాగరాజుగౌడ్ కొంపల్లి రామన్న గౌడ్ అంబటి శివ,బాతుక సతీష్ కుమార్, నారోజు భాస్కరాచారి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందేలా అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ,డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య): ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందేలా అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె మండల విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులతో పాఠశాల విద్యార్థుల స్కాలర్షిప్‌ల మంజూరుపై సమీక్ష నిర్వహించారు. వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలో స్కాలర్షిప్‌ల దరఖాస్తులు 30 శాతం దాటాలని ఆమె లక్ష్యాన్ని విధించారు. ఇందుకు ఎంఈఓ లు అంకితభావంతో పనిచేయాల్సిందిగా కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కులం ధ్రువపత్రం విషయంలో తహసిల్దార్లు జాప్యం లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు.

బ్యాంక్ అధికారులు బ్యాంక్ అకౌంట్ ప్రారంభించే విషయంలో పూర్తి సహకారం అందించాలని, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ లను గ్రీన్ ఛానల్ ద్వారా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎల్ డి ఎం శ్రామిక్ ను ఆదేశించారు. ప్రత్యేకించి స్కాలర్షిప్ల కోసం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గ్రూపులో సమస్యలను పోస్ట్ చేయాలని చెప్పారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎంతోమంది పేదవారు, కుటుంబం లో తల్లి లేదా తండ్రి లేని వారు స్కాలర్షిప్ల కోసం దరఖాస్తు చేసుకొంటున్నారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు మానవతా దృక్పథంతో ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ వచ్చేలా పనిచేయాలని ఆమె కోరారు.

రెవిన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ, ఎల్డీఎం శ్రామిక్, మండల విద్యాశాఖ అధికారులు ,సంక్షేమ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.





# మైలార్ జూపల్లిలో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరు**


మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య): రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ డివిజన్, మైలార్ జూపల్లి ఓల్డ్ విలేజ్లో లో యాదగిరి గురు స్వామి ఆధ్వర్యంలో గణేష్ గురు స్వామి అయ్యప్ప మహా పడి పూజ మరియు అన్న ప్రసాదం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, అయ్యప్ప స్వామి వేద మంత్రోచరణలతో, నామ సంకీర్తనలతో జరిగిన మహా పడి పూజను తిలకించారు. ?తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, అయ్యప్పస్వామి చల్లని ఆశీస్సులు, దీవెనలతో ప్రజలం దరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, గురు స్వాములు యాదగిరి గురుస్వామి, రాజు గురుస్వామి, గణేశ్ ముది రాజ్, శ్రవణ్ స్వామి, లాలూ స్వామి, వెంకట్ స్వామి, రావుల భాస్కర్, బబ్లూ, మణికంఠ స్వామి, వెంకట్, ఎన్ను శంకర్ రెడ్డి, అభిలాష్, ప్రణయ్, లడ్డు, రాకేష్, విశాల్ తదితర సన్నిధానం స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..

**- నర్సింగ్ ఎల్లయ్య గౌడ్**

నల్లగొండ,డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య): సర్పంచిగా గెలిపిస్తే గోరింకల పెల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గోరింకల పల్లి సర్పంచ్ అభ్యర్థి నర్సింగ్ ఎల్లయ్య గౌడ్ హామీ ఇచ్చారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్ మండలం గోరింకల పల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరత గతిన పరిష్కరిస్తానని గ్రామంలో ప్రధాన సమస్య రోడ్లన్నీ ఇరుకుగా ఉండడంతో ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ రోడ్లన్నీటిని సిసి రోడ్డుతో వెడల్పు చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా తాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తానని. గత 30, 40 సంవత్సరాల నుండి ఒడ్డరి కాలనీలో గుడిసెలు వేసుకున్న వారికి ఇళ్లపట్టాలి ఇప్పించి ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మర్రూరు ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న కల్వర్టును శాశ్వతంగా కల్వర్టుగా నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే సహకారంతో ఎస్సీ, బీసీ కమిటీ హాల్ లను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉంగరం గుర్తుకు ఓటేయండి అక్క

**అందుబాటులో ఉంట అభివృద్ధి చేస్తా..**

గట్టుప్పల, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య): గట్టుప్పల.గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ గీత ఇంటింటి ప్రచారం.ఉంగరం గుర్తుకు తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తమకు ఓటెయ్యాలని పలు వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ మాట్లాడుతూ అందుబాటులో ఉండి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## 108 అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లి బిడ్డలు క్షేమం

**మోత్కూరు(గుండాల)డిసెంబర్ 05 (వార్త వేదిక సూర్య):** గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన సింగారం మహేశ్వరి (29) గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో బాధపడుతూ గురువారం రాత్రి తెల్లవారుజామున 2:30 సమయంలో 108 సిబ్బందికి సమాచారం అందించారు . సమాచారం అందుకున్న వెంటనే గుండాల 108 అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని తీవ్ర ప్రసవ వేదనతో బాధపడుతున్న మహేశ్వరి ని అంబులెన్స్ లో తీసుకొని జనగామ మాతా శిశు ఆసుపత్రికి తరలిస్తుండగా సుద్దాలబిబి అనంతారం గ్రామాల మార్గమధ్యలో నొప్పులు అధికం కావడంతో ఈ .ఎం. టి . రంజిత్ సురక్షితంగా వైద్యం అందించడంతో పండంటి మగశిశువుకు జన్మనిచ్చింది. అంబులెన్స్ లోని సుఖ ప్రసవం అందుకున్న తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారని ,తదుపరి మెరుగైన చికిత్స కొరకు జనగాం లోని మాత శిశు కేంద్రానికి తరలించినట్లు 108 సిబ్బంది ఈ. ఎం . టి.రంజిత్ పైలట్ ఏలేందర్ తెలిపారు. 108 అంబులెన్స్ లో సుఖ ప్రసవం చికిత్స అందించిన 108 సిబ్బందికి మహేశ్వరి కుటుంబ సభ్యులు, సుద్దాల గ్రామస్తులు అభినందించారు.

## 7గురు సర్పంచ్‌లు, 12 వార్డ్ మెంబర్ల స్థానాలకు ఉపసంహరణ

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** మండలంలో 7 సర్పంచ్, 12 వార్డ్ మెంబర్లు స్థానాల అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్టు ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్ శుక్రవారం విలేకరులకు తెలిపారు . సర్పంచ్ స్థానాలకు పెద్ద రావులపల్లి లో మల్లిపెద్ది ధరణి గాయత్రి, మలిపెద్ది సాత్విక్ రెడ్డి, భీమనపల్లిలో ఈ రటి సునీత, వడ్డమోని నవ్య, సిలువేరు నాగమణి, శివారెడ్డి గూడెం మేకల రవీందర్ రెడ్డి, ఇంద్రియాల లో ధీరవత్ స్వరూప లు, వార్డ్ మెంబర్లు గొ డిసె నాగభూషణం, పడాల సతీష్ కుమార్, రామలింగంపల్లిలో రమావత్ ధర్మానాయక్, భీమనపల్లిలో ముంత రాజు, కొండమోని లావణ్య , మెహర్ నగర్ ఇప్ప శ్రీదివ్య , జలాల్పూర్ లో బాలరాజ్ కృష్ణవేణి , కనుముకు లలో దేవరపల్లి స్వాతి, వంక మామిడి చెక్క జంగయ్య, జిబ్లక్ పల్లి కాసుజు వెంకటేష్, చౌదరి మెట్టు శ్రీనివాస చారి లు ఉపసంహరించుకున్నారు .

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి

**- మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం**



**గట్టుప్పల, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల మండలం లోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం కోరారు. వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే గ్రామల అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టి సర్పంచ్‌ల అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.

## భారీ జనంతో ప్రచారం

**గెలిపిస్తే అధిక నిధులు మంజూరు చేయిస్తా.**

**సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బడక వెంకన్న..**



**గుండాల, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలో సుద్దాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బడక వెంకన్న ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ కి ఓటు వెయ్యాలని ప్రచారం చేశారు.వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నాము సర్పంచ్ గెలిపిస్తే ప్రభుత్వ నిధులు తెస్తానని అభివృద్ధి ముఖ్యం అని ఓటర్లతో మమేకమై ముచ్చటించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ జనంతో ప్రచారం

**గెలిపిస్తే అధిక నిధులు మంజూరు చేయిస్తా**

**-సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ**

**ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 05 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలో పోతిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాగుల



సత్యనారాయణ ఇంటింటా తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం చేశారు.వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నాము సర్పంచ్ గెలిపిస్తే ప్రభుత్వ నిధులు తెస్తానని అభివృద్ధి ముఖ్యం అని ఓటర్లతో మమేకమై ముచ్చటించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమమోహన్ రెడ్డి, బిక్షం, అమరేందర్, చారి, భాస్కర్ రెడ్డి,అంజయ్య, శ్రీకాంత్, పుష్పలీల, సుభద్ర లత, లలిత, లక్ష్మి, రేణుక,వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7,8,9 తేదీల్లో మెదక్‌లో సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ**

**చౌటుప్పల్, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య):** సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ కార్మిక హక్కుల పోరాట సారథి సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలను మెదక్ జిల్లాలో కేంద్రంలో 2025 డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరుగుతున్న డిసెంబర్ 7న వేలాదిమంది కార్మికులతో కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జయప్రదం చేయాలని బోనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఐక్యతా పోరాటం నిదానంతో 1970 ఆవిష్కరించిన నుండి నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాడుతూ హక్కులను సాధనలో ముందుండి పనిచేస్తున్న సిఐటియు కార్మిక సమస్యలపై అనునిత్యం పనిచేస్తున్న రైతాంగం వచ్చాయకారుల పోరాటాలను సంఘీభావంగా నిలబడుతుంది సామాజిక న్యాయం సాధన కోసం దళిత గిరిజన వృత్తిదారులు చేసే పోరాటాలకు సిఐటియు అండగా నిలబడుతుంది కార్మికులు పెండింగ్ వేతనాలు సాధన కోసం వేతనాల పెంపు కోసం పని ప్రదేశాలలో



సమస్యల పరిష్కారం కోసం వేతన ఒప్పందాల కోసం నిరంతరం పనిచేస్తున్నది.

సిఐటియు సంపద సృష్టి కర్తలైన కార్మిక వర్గం స్వతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి ఎన్ని గంటల పనిని 12 గంటల పెంచుతూ సమ్మె చేసే హక్కును ప్రశ్నార్థకంగా చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్నది మోడీ ప్రభుత్వం దేశానికి స్వతంత్రం వచ్చిన నుండి ఎంతో సంపద సృష్టించిన లక్షలాది మంది ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వ రంగ సంస్థను కౌచగా తన మద్దతుదారులైన కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నది నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇన్సూరెన్స్ టెలికం లాంటి రంగాల్లో ప్రవేట్ పెట్టుబడులు అవమానించింది ప్రభుత్వ రంగంలోని బ్యాంకింగ్ లోని సైతం ప్రైవేటు పెట్టుకున్న పెద్ద ఎత్తున ఆహ్వానించడం ద్వారా బ్యాంకుల్లో ఉన్న ప్రజలు డబ్బులు రక్షణ లేకుండా పోతున్నది కార్మికులు కనీస వేతనం అమలు కాలేదు కార్మికుల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి కార్మికుల సమస్యల పోరాటాలు నిర్వహించడంలో కోసం డిసెంబర్ 7 8 9 తేదీల్లో మెదక్ పట్టణంలో జరుగు సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభలను సభలో చర్చించి భవిష్యత్ పోరాటాల కోసం జరిగే మహాసభలను జయప్రదాయాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య సిఐటియు నాయకులు కొమ్ము వరలక్ష్మి దేవరకొండ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా న్యాయవాదుల రక్షణ చట్టాలే ధ్యేయంగా...

**బార్ కౌన్సిల్ ఎన్నికల బరిలో న్యాయవాది నర్రి స్వామి**

**చౌటుప్పల్, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య):**

న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా న్యాయవాదుల రక్షణ చట్టాలే ధ్యేయంగా... బార్ కౌన్సిల్ ఎన్నికల బారిలో న్యాయవాది నర్రి స్వామి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల్లో సందడి నెలకొన్నది. బార్ కౌన్సిల్ ఎన్నికలు ప్రశాంతంగా మారుతున్న నేపథ్యంలో సామాజిక ఉద్యమాల నాయకుడు, సంఘ సేవకుడు, న్యాయవాది నర్రి స్వామి ఎన్నికల బారిలో నిలిచారు న్యాయవాదులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తెలిసిన వ్యక్తిగా ఆ సమస్యలనీ శాశ్వతంగా పరిష్కరించడం నా లక్ష్యం న్యాయవాదులకు రక్షణ చట్టాలు రూపకల్పన (చట్టం )చేయడమే నా ధ్యేయం అని ఆయన స్పష్టం చేశారు ఈ రాబోయే ఎన్నికల్లో తనకు న్యాయవాదులు ఇన్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో విజయాన్ని అందించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాద సోదరీ సోదరీమణులందరికి వందనాలు తెలియజేస్తూ వినమ్రంగా కోరుతున్నాము అన్నారు

**న్యాయవాదుల సంక్షేమానికి హామీ**

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్స్ తిరుగుతు ప్రచారంలో భాగంగా న్యాయవాదుల సంక్షేమం వృత్తిపరమైన అభివృద్ధికి సంబంధించిన విషయాల పైన ప్రత్యేకమైన దృష్టి సారించారు ప్రధానంగా ఆయన ప్రస్తావించిన అంశాలు ఇచ్చిన హామీలు ఈ విధంగా ఉన్నాయి

**యువ న్యాయవాదుల సంక్షేమం:**

కొత్తగా వృత్తిలో చేరిన యువ న్యాయవాదులకు ఆర్థిక భద్రత కల్పించడం వారికి అవసరమైన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం, మెంబర్షిప్ కార్యక్రమాలను ఏర్పాటు చేయడంపై దృష్టి సరిస్తామని హామీ ఇచ్చారు యువ న్యాయవాదులకు బార్ కౌన్సిల్ ద్వారా మెరుగైన స్టైఫండ్ అందే విధంగా కృషి చేయడమే కాకుండా ప్రభుత్వం నుంచి పదివేల పదివేల ఉపకార వేతనాలు ఇప్పివ్వడానికి కృషి చేస్తామన్నారూ

**వైద్య సౌకర్యాలు:**

న్యాయవాదులకు వారి కుటుంబాలకు మెరుగైన సమగ్రమైన ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయడంలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి రాష్ట్రంలోని ప్రతి న్యాయవాదికి పూర్తిస్థాయిలో వైద్య సౌకర్యం అందే విధంగా చూస్తామని మరియు ఆరోగ్య భీమా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మనకు అందించే హెల్త్ కార్డుల ద్వారా అధిక ఆరోగ్య బీమా వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు

**సంక్షేమ నిధుల పంపిణీ:**

బార్ కౌన్సిల్ నుంచి న్యాయవాదులకు అందవలసిన సంక్షేమ నిధులు (వెల్ఫేర్ ఫండ్) సకాలంలో పారదర్శకంగా పంపిణీల చర్యలు తీసుకుంటానని నిధుల వినియోగంలో పూర్తి జవాబిదారితనం ఉండే విధంగా చూస్తానని వెల్ఫేర్ ఫండ్ అభివృద్ధికి విచ్చేస్తానన్నారు

**అడ్వకేట్స్ ప్రాక్టీస్ సౌకర్యాలు:**

కోర్టు ఆవరణలో న్యాయవాదులకు ముఖ్యంగా మహిళా న్యాయవాదులకు మెరుగైన మౌలిక వసతులు (లైబ్రరీ, విశ్రాంతి గదులు, పరిశుభ్రమైన టాయిలెట్లు) కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**అడ్వకేట్ పెన్షన్ పథకాలు**

అనుభవం కలిగిన సీనియర్ న్యాయవాదులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి వారికోసం ప్రస్తుతం ఉన్న పెన్షన్ పథకాలను ప్రతిష్ట చేయడంతో పాటు పెన్షన్ మొత్తాన్ని పెంచడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు

**సామాజిక ఉద్యమకారునిగా న్యాయవాదిగా అనుభవం:**

సామాజిక ఉద్యమకారునిగా అనేక విద్యార్థి ఉద్యమాలు మొదలుకొని నిరుద్యోగ ఉద్యమాలు సామాజిక రాజకీయ ఉద్యమాలను నిర్వహించిన న్యాయవాది నర్రి స్వామి సామాజిక చైతన్య లక్ష్యంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదికను ఏర్పాటు చేసుకొని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థి దశలోనే ఏబీవీపీ బీసీ విద్యార్థి సంఘం మరియు వివిధ సామాజిక సంఘాలలో తెలంగాణ ఉద్యమ సంఘాలలో క్రియాశీలక పాత్ర పోషించారు న్యాయవాదిగా ప్రాక్టీస్ లో భాగంగా తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు మొదలుకొని రాష్ట్రంలోని అన్ని కోర్టులలో ప్రాక్టీస్ చేయుచు అనేక కేసులను వాదిస్తూ అనేకమందికి న్యాయం చేస్తున్నారు న్యాయవాదులు రాజకీయంగా ఉండాలని చెప్పి తన సొంత నియోజకవర్గమైన మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా భువనగిరి పార్లమెంట్ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ కూడా చేయడం జరిగింది. నూతనంగా ఏర్పడిన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నుంచి ఎగ్జిక్యూటివ్ మెంబర్గా, లైబ్రరీ సెక్రెటరీగా సేవలందించారు సామాజిక రాజకీయ ,న్యాయవాద వృత్తిపరమైన అనుభవంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు సేవ చేయడానికి నాకు ఒక అవకాశం కల్పిస్తే ఒక సేవకునిగా మీకు నిరంతరం అందుబాటులో ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు అందుకొరకు మీ యొక్క అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటుని మీ తోటి న్యాయవాది నర్రి స్వామికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా హృదయపూర్వకంగా కోరుకుంటున్నాం అని తెలియజేశారు.

# నామినేషన్ దాఖలు చేసిన ఆరెగూడెం బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

**చౌటుప్పల్, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య):** ఆరెగూడెం బీజేపీ సర్పంచ్ అభ్యర్థి మునుగాల స్వప్న మహిపాల్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు



, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మునుగాల స్వప్న మాట్లాడుతూ



గ్రామ అభివృద్ధి, సంక్షేమం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. అనేక రకాల సమస్యలను పరిష్కరించే దిశగా పరిపాలన సాగిస్తూ అన్ని వర్గాల కోసం పని చేస్తానని తెలిపారు. యువత, మహిళలు, వృద్ధుల కోసం ప్రణాళిక ప్రకారం పని చేస్తానని తెలిపారు.







## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల, డిసెంబర్ 5 (వార్తా వేదిక సూర్య):** ఎమ్మెల్యే శుక్రవారం రోజు ఆకస్మికంగా కోరుట్ల ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్‌లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి అందిస్తున్న సేవలపై సమీక్షించారు..తదుపరి, ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ ను పరిశీలించారు, ఆలస్యం జరగకుండా వెంటనే ప్రారంభించలని చర్యలు తీసుకోవాలని టిఎస్ఎండీసీల్ ఈఈ విశ్వప్రసాద్ తో ఫోన్ లో మాట్లాడి సూచనలు ఇచ్చారు..ప్రజల ప్రాణాలు అమూల్యమని, ఏ పనినైనా అత్యవసరంగా చేపట్టాలని స్పష్టం చేశారు.



## అమ్మనబోలులో అట్టహాసంగా బిఆర్ఎస్ నామినేషన్లు

**మోటకొండూరు, డిసెంబర్ 05(వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండలంలోని అమ్మనబోలులో ఆబిద్ నగర్,అమ్మనబోలు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు నాయిని అమరావతి రాంచంద్రారెడ్డి, మామిడాల నర్సమ్మ మల్లయ్య లు నామినేషన్లు డప్పు చప్పులతో, మహిళల కోలాటాల నడుమ అత్యంత అట్టహాసంగా బారీ ర్యాలీ తీస్తూ నామినేషన్లు వేయడానికి వెళ్ళి నామినేషన్లు వేశారు. ఈ కార్యక్రమంలో బీస క్రిష్ణంరాజు,నాయిని రామచంద్రారెడ్డి కోల క్రిష్ణ, బీస భిక్షపతి,కోల బాలరాజు, యెగమాటి వెంకట్ రెడ్డి, సంగు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో

'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.




# స్పిరిట్ షూట్‌కు తాత్కాలిక బ్రేక్

## బాహుబలి కోసం జపాన్‌కు ప్రభాస్

గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు.

ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.






# ఉదయ్‌పూర్‌లో రష్మిక-విజయ్‌ల డెస్టినేషన్ వెడ్డింగ్

టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరఫున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది.

రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్-రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పుడు వరల్డ్ క్రష్‌గా మారుతుంది అంటూ ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

# మనశంకరవరప్రసాద్ నుంచి మరో పాట

## 8న విడుదలకు చిత్రబృందం సన్నాహాలు

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవర ప్రసాద్' చిత్రం నుంచి తాజాగా రెండో పాట విడుదల తేదీ ఖరారైంది. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'మీసాల పిల్ల' భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం తదుపరి పాట అప్‌డేట్‌తో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. 'శశిరేఖ' అనే పేరుతో రాబోతున్న ఈ రెండో పాట డిసెంబర్ 8న విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ పాటకు సంబంధించిన ప్రోమో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజం

## రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య

చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (ం÷ఖబరజా ఐబీపజీస), టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.



# నేను సానుభూతి కోరుకోవడం లేదు

## రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి




తాను ఎవరి సానుభూతి కోసం పాకులాడటం లేదని దర్శకుడు రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తాను ఎవరికీ ఇంటర్వ్యూలు ఇవ్వనని పేర్కొన్నారు. తన నుంచి బ్రేకింగ్ న్యూస్‌లు, ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలు ఆశించవద్దని అన్నారు. సమంత – రాజ్ నిడిమోరు వివాహం చేసుకున్న తర్వాత అందరూ తనపై జాలి చూపిస్తున్నారని.. కానీ, తాను ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న అందరికీ కృతజ్ఞతలు. మీ అందరి ఆశీర్వాదాలు నాకు అందుతున్నాయి. కానీ, నేను ప్రస్తుతం ఎలాంటి విషయాల గురించి పట్టించుకునే పరిస్థితుల్లో లేను. ఎందుకంటే మా గురువు క్యాన్సర్ బారిన పడినట్లు ఇటీవల తెలిసింది. నేను ఆయన కోసం ప్రార్థిస్తున్నాను. నాకు ఎలాంటి పీఆర్ టీమ్ లేదు. నా సోషల్ మీడియా ఖాతాలను నేనే నిర్వహిస్తాను. నేను మా గురువు

గురించి ఆలోచిస్తూ నిద్ర లేని రాత్రులు గడుపుతున్నా. ఆ కారణంగా మీ అందరికీ స్పందించలేను. నా బాధను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నా నుంచి ఎలాంటి బ్రేకింగ్ న్యూస్‌లు ఆశించకండి. మీడియా వారు నాపై సానుభూతి చూపాల్సిన అవసరం లేదు. అందరూ సంతోషంగా ఉండాలని నేనెప్పుడూ కోరుకుంటాను' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# ఇళయారాజాతో 50 లక్షలతో మైత్రీ

మైత్రీ మూవీ మేకర్స్ సినిమాలలో ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా పాటల వినియోగానికి సంబంధించి కొన్నిరోజులుగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వివాదం ఎట్టకేలకు పరిష్కారమైనట్లు తెలుస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమ సినిమాలైన 'డ్యూడ్' మరియు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాలలో ఇళయరాజా పాటలను ఉపయోగించినందుకు గాను, ఆయనకు రూ.50 లక్షలు చెల్లించడానికి అంగీకరించినట్లు సమాచారం. ఈ చెల్లింపుతో ఆయా సినిమాల్లో ఇళయరాజా సంగీతాన్ని ఉపయోగించడానికి మైత్రీ మూవీస్ సంస్థకు అధికారిక హక్కులు లభించినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మైత్రీ మూవీ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**